# ఆశయాలు - లక్ష్యాలు - విలువలు

1. విద్య ముఖ్య ఆశయం?
జ. విద్యార్థుల ప్రవర్తనలో కోరదగిన మార్పులను తీసుకొని రావడం

2. విద్యా లక్ష్యాల వర్గీకరణ, దీనిలోని వివిధ దశలు, బోధనా లక్ష్యాల వర్గీకరణ చేసింది?
జ. బెంజిమన్ బ్లూమ్

3. విస్తృత పరిధి ఉండి దీర్ఘకాలంలో సాధించేవి?
జ. ఆశయాలు

4. సంక్షిప్తంగా ఉండి స్వల్ప కాలంలో సాధించేవి?
జ. లక్ష్యాలు

5. ఉద్దేశం అనేది మన కళ్లముందు ఎప్పుడూ కనిపిస్తూ, మనకి దిశానిర్దేశం చేస్తూ, చేసే ప్రతి పనిని ప్రభావిత పరుస్తూ, సరైన మార్గంలో నడిపేదని చెప్పింది?
జ. జాన్ డ్యూయీ

6. ఓ దిశలో మనం పయనించేటప్పుడు ఆచరణ ద్వారా సాధించగలిగే స్థాయిని సూచించే బిందువే?
జ. లక్ష్యం

7. విద్యలో దిశా నిర్దేశం చేసేవి?
జ. ఆశయాలు

8. ఏవి లేకుంటే విద్యా ద్వారా మనం గమ్యాలను చేరలేం?
జ. ఆశయాలు

9. ఆశయాల సాధన దిశగా ఈ మార్గంలో చేరుకునే స్థానాన్ని సూచించేవి?
జ. లక్ష్యాలు

10. సాధారమైనవి, దీర్ఘకాలిక సాధితాలు?
జ. ఆశయాలు

11. వేటికి శాశ్వత విలువలు ఉంటాయి?

జ. ఆశయాలు

12. తాత్కాలిక విలువలుండేవి?

జ. లక్ష్యాలు

13. మొత్తం విద్యా విధానానికి సంబంధించినవి?

జ. ఆశయాలు

14. పరిధి విశాలంగా ఉండేవి?

జ. ఆశయాలు

15. వేటిని సాధించడానికి లక్ష్యాలే సోపానాలు?

జ. ఆశయాలు

16. విషయాన్ని బట్టి మారుతాయి. ఆశయాల నుంచి ఆవిర్భవిస్తాయి?

జ. లక్ష్యాలు

17. తప్పక సాధించేవి, పరిధి సంక్షిప్తంగా ఉండేవి?

జ. లక్ష్యాలు

18. ఆశయాల నుంచి పుట్టేవి?

జ. లక్ష్యాలు

19. సామాజిక విషయాల గురించి ప్రాథమిక భావనలు అందించడం అనేది?

జ. సాంఘిక శాస్త్ర ఆశయం

20. సమాజంలో వ్యక్తి మనగలిగే సమర్థతను దేని ద్వారా విద్యార్థుల్లో కలిగించాలి?

జ. సాంఘిక శాస్త్ర అధ్యయనం

21. భారతదేశ సంస్కృతిని ప్రశంసించడం, పర్యావరణంతో పరిచయం కలిగించడం మొదలైనవి?

జ. సాంఘిక శాస్త్ర బోధన ఆశయాలు

SAKSHI

22. విద్యార్థుల్లో పౌరసత్వ విలువలు, జాతీయ సమైక్యత, అంతర్జాతీయ అవగాహనపెంపొందించడం?
జ. సాంఘిక శాస్త్ర బోధన ఆశయం

23. నేను, నాది అనే భావన నుంచి మనం, మనది అనే భావన కలిగించడం ?
జ. సాంఘిక శాస్త్ర బోధన ముఖ్య ఆశయం

24. పని అనుభవాన్ని కల్పించడం ద్వారా మనవ శ్రమ పట్ల గౌరవాన్ని కలిగించడం?
జ. ప్రాథమిక స్థాయిలో సాంఘిక శాస్త్ర సాధారణ ఆశయం

25. అందరికీ మంచి జీవితాన్ని కల్పించే భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం?
జ. ప్రాథమిక స్థాయిలో సాంఘిక శాస్త్ర బోధన సాధారణ ఆశయం

26. అన్ని మతాలను, వారి ఆచారాలను గౌరవించే భావాన్ని విద్యార్థుల్లో పెంపొందింపజేయడం?
జ. ప్రాథమిక స్థాయిలో సాంఘిక శాస్త్ర బోధన సాధారణ ఆశయం

27. చరిత్రకాంశాలు, వస్తువులు, కోటలు, ప్రదేశాల గురించి తెలుసుకోవడం?
జ. మాధ్యమిక స్థాయి చరిత్రకు సంబంధించిన సాంఘిక శాస్త్ర బోధన ఆశయం

28. ప్రపంచ, జాతీయ, వ్యక్తిగతమైన అంశాల పట్ల అవగాహన కలిగించడం?
జ. అర్థ శాస్త్రానికి సంబంధించిన సాంఘికశాస్త్ర బోధన నిర్దిష్ట ఆశయం

29. విద్యార్థులను ప్రజాస్వామ్య సమాజానికి తగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం?
జ. పౌరశాస్త్రానికి సంబంధించిన సాంఘిక శాస్త్ర బోధన నిర్దిష్ట ఆశయం

30. మానవుడికి అతని పరిసరాలతో ఉన్న సంబంధాన్ని తెలియజేయడం?
జ. భౌగోళిక శాస్త్రానికి సంబంధించిన సాంఘిక శాస్త్ర బోధన నిర్దిష్ట ఆశయం

SAKSHI